# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్-బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్డ్ నెం. 4906)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్ - విజయవాడ

సర్క్యులర్ నెం. 5/2017 తేది : 30.10.2017

---

**జాతీయ కార్యవర్గ సమావేశములు విజయవంతము చేసిన కార్యకర్తలకు, కార్యవర్గ సభ్యులకు, నాయకులకు అందరికీ అభినందనలు.**

**1. 3వ వేతన సవరణ:-** 3వ వేతన సవరణకు సంబంధించిన అంశము-రెమ్యునరేషన్ కమిటీ మరియు మేనేజ్‌మెంట్ కమిటీ ద్వారా ఆమోదించబడి 15% ఫిట్‌మెంటుతో ది: 01-01-2017 నుండి రావలసిన వేతన సవరణ బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు కు వెళ్ళి ది: 24-10-2015న బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు ద్వారా ఆమోదము పొంది డాట్‌కు వెళ్ళుట జరిగినది. డాట్ తదనంతరము డి.పి.ఇ కి వెళ్ళును. డి.పి.ఇ. ఆమోదము తరువాత వివిధ డిపార్టుమెంటులకు సర్క్యులేట్ చేయబడును. తదుపరి కమ్యూనికేషన్ మంత్రిత్వశాఖకు వెళ్ళును. తదుపరి క్యాబినేట్ నోటు తయారగును. అనంతరము కేంద్ర క్యాబినేట్ కు వెళ్ళును. కేంద్రక్యాబినెట్ ద్వారా "ఎఫర్టబిలిటి" అనే షరతుకు మినహాయింపు ఇవ్వబడును. తదనంతరము స్కేల్సు పై గుర్తింపు యూనియన్లతో చర్చలు జరుగును. డిశంబరు /జనవరి నాటికి క్యాబినేట్ ఆమోదము పొందినట్లయితే చర్చలు జరిగి స్కేల్స్ ఆమోదము పొందుటకు మార్చి / ఏప్రియల్ పట్టవచ్చును. అంతియేగాని ఎంప్లాయీస్ యూనియన్ ప్రచారము చేయుచున్నట్లు పి.ఆర్.సి. రాకపోవటం అనేది ఉండదు. ఇబ్బందులు ఉన్నచోట అధికమించటం దాటుకొని వెళ్ళడం కొంచెం కష్టం కావచ్చు. కాని అసాధ్యం మాత్రం కాదు అని అందరు గమనించవలయును. నాయకులు అనేటువంటి వారు అసాధ్యమును సుసాధ్యము చేసుకుంటూ ముందుకు సాగవలయును కాని, లేదు, రాదు, సాధించలేము అని కార్యకర్తలకు అశక్తులను చేయడం నాయకత్వ లక్షణములు కావు అని అందరు గమనించవలయును. అందరం కలసి పి.ఆర్.సి. సాధన దిశగానే ముందుకు సాగుదాము.

**2. జాతీయ కార్యవర్గ సమావేశములు:-** జాతీయ కార్యవర్గ సమావేశములు విజయవాడ నగరంలో హనుమాన్ పేటలోని సి.పి.ఐ. ఆఫీసు నందు గల కళ్యాణమండపము నందు అక్టోబరు 12, 13 లేదీలలో రంగరంగ వైభవముగా జరిగినవి. దేశం నలుమూలలు నుండి దాదాపు 650 మంది ప్రతినిధులు, హాజరై సమావేశములకు శోభసమకూర్చారు. పతాక ఆవిష్కరణ అనంతరం కార్యవర్గ సమావేశములు ప్రారంభమైనవి. రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ కా।। దోనేపూడి శంకర్ ప్రారంభోపన్యాసంలో అధ్యక్షోపన్యాసం చేయుచూ, విజయవాడ నగరం యొక్క ప్రాధాన్యత చారిత్రాత్మక ఘట్టములతో పాటు కార్యవర్గ సమావేశములు జరపవలసిన అవసరములు ఎంప్లాయీస్ కు రావలసిన 3వ వేతన సవరణ, టవర్ కంపెనీ ఏర్పాటు మొదలుగునవి విషయములు వివరముగా తెలియజేసెను. తదనంతరం ప్రధాన కార్యదర్శి కా।। చందేశ్వర సింగ్ తన రిపోర్టును సభకు సమర్పించెను. తరువాత టిప్పు యూనియన్ ప్రధానకార్యదర్శి కా।। సుబ్బరామన్ ప్రసంగించుచూ పి.ఆర్.సి. మొ।।గు ఆల్ ఇండియా విషయములతో పాటు జాతీయ ఫోరం పనిచేస్తున్న విధానం, ఎన్.ఎఫ్.టి.ఇ. పాత్ర ఆ రెండు యూనియన్స్‌తో ఎన్.ఎఫ్.టి.ఇ. సంబంధాలు, మేనేజ్‌మెంట్ మరియు ప్రభుత్వంతో మన ఫోరం ఎప్రోచ్ విధానముల గురించి వివరించెను. గం.12.00 లకు మేనేజ్‌మెంట్ తరుపున ఆంధ్ర సర్కిల్ సి.జి.యం. శ్రీ కె.దామోదరరావు, పి.జి.యం. విజయవాడ శ్రీ ఎ.పి. రావు, సర్కిల్ ఆఫీసు జి.ఎం. (హెచ్.ఆర్) శ్రీ జి.ఎన్.రావు గార్లు హాజరై తమ సందేశములు ఇచ్చారు. తదనంతరం వారిని రిసెప్షన్ కమిటీ వారు దుశ్శాలువ మరియు జ్ఞాపికలతో సత్కరించారు. కార్యవర్గ సభ్యుల ఉపన్యాసముల అనంతరం రిసెప్షన్ కమిటీ వారు సర్కిల్ కార్యదర్శిలను, కార్యవర్గ సభ్యులను వారి గౌరవ సూచకముగా వారిని దుశ్శాలువాలు మరియు జ్ఞాపికలతో సత్కరించెను. ఉదయం గం.11.30 ని।।లకు రిసెప్షన్ కమిటీచే తయారు చేయబడిన **"సావనీర్"**ను శ్రీ పాతూరి సాంబశివరావు, వైస్ ప్రెసిడెంటు రిసెప్షన్ కమిటీచే విడుదల చేయబడెను. రెండవ రోజు ఆంధ్రరాష్ట్ర ఎ.ఐ.టి.యు.వి ప్రధానకార్యదర్శి కా।।ఓబులేసుగారు విచ్చేసి కార్యవర్గమునకు తమ సందేశమును ఇచ్చెను. సాయంత్రం రిసెప్షన్ కమిటీ వారిని అందర్ని ప్రధానకార్యదర్శి దుశ్శాలువాలు మరియు జ్ఞాపికలతో సత్కరించెను. తదనంతరం ప్రధానకార్యదర్శి సభకు కార్యవర్గ సభ్యులు లేవనెత్తిన అనేక విషయములపై సుదీర్ఘమైన సమాధానము సంతృప్తికరముగా ఇచ్చెను. ప్రధాన కార్యదర్శి తన ప్రసంగములో

*కంటిన్యూడ్......2....,*

సమావేశములను విస్తృతమైన స్థాయిలో ఆహ్లాదకరమైన వాతావరణములో రంగ రంగ వైభవముగా ఏ లోటు లేకుండా ఏర్పాటు చేసి రిసిప్షన్ కమిటీని పరి పరి విధముల అభినందించెను. అనంతరము వందన సమర్పణతో కార్యవర్గ సమావేశములు ముగించెను.

**ప్రముఖుల ఉపన్యాసములు - సారాంశము:-** జాతీయ కార్యవర్గములలో కా॥ ఇస్లా అహ్మద్, కా॥ చందేశ్వరసింగ్, కా॥ సుబ్బురామన్, కా॥ ఎన్.డి.రాం మొదలగువారు అనేకమైన ఆల్ ఇండియా విషయములపై సుదీర్ఘముగా తమ ఉ పన్యాసములు ఇచ్చెను. వాటి వివరములు క్లుప్తముగా:-

**(ఎ) 3వ వేతన సవరణ:-** ది:01.01.2017 నుండి అన్ని పి.యస్.యు.లతో పాటు బి.ఎస్.ఎన్.ఎల్.కు రావలసిన 3వ తేదీ సవరణ తప్పనిసరిగా వచ్చును. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ తేదీన సవరణ చేయుట జరిగినది. కాని పి.యస్.యు.ల విషయములో కేంద్ర ప్రభుత్వము కార్పొరేటు సంస్థలకు, పారిశ్రామికవేత్తలకు మేలు చేయుటకు పి.యస్.యులను నష్టపర్చి, కారు చౌకగా కార్పొరేటు సంస్థలకు అమ్మివేయాలి అనే దురుద్దేశముతో వ్యవహరించుచున్నది. దానిలో భాగంగా మాత్రమే **"ఎఫర్టిబిలిటి"** మరియు **"ప్రాఫిటబిలిటి"** అనే షరతు పి.యస్.యూలపై రుద్దుచున్నది. పి.యస్.యులు అన్నియు సంఘటితముగా వీటిని ఎదుర్కొనవలసియున్నది. 10 సం॥ల తరువాత జరుగుచున్న వేతన సవరణకు అనేక ఆటంకములు కలుగచేయటం ప్రభుత్వం దుర్మార్గ ఆలోచనకు నిదర్శనం. పి.యస్.యుల సదస్సు (ది:22.10.2017) మరియు నవంబరు నెలలో నిర్వహించు కేంద్ర కార్మిక సంఘాల పార్లమెంటు ఎదుట మూడు రోజుల ధర్నాను జయప్రదం చేయవలసి ఉన్నది.

బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ వేతన సవరణకు ఎన్.ఎఫ్.టి.ఇ. మరియు నేషనల్ ఫోరం ఆధ్వర్యంలో అనేకమైన ప్రయత్నములు చేయుట జరిగినది. ప్రధానమంత్రి కార్యాలయంలో పిటీషన్ వేయుట, యం.పి.ల ద్వారా కమ్యూనికేషన్ మంత్రిగార్ని కలియుట, డాట్, డిపిఇ కార్యదర్శులను కలుసుకొని చర్చించుట జరిగినది. వారు పాజిటివ్‌గా స్పందించుటకూడ జరిగినది. ప్రస్తుతము మేనేజ్‌మెంట్ మరియు రెమ్యూనరేషన్ కమిటీల ద్వారా 15% ఫిట్‌మెంట్‌తో ఆమోదము పొంది, బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డుకు వెళ్ళుట జరిగినది. తదనంతరం డాట్‌కు ఆపై డి.పి.ఇ. తరువాత క్యాబినేటు నోటు తయారు అయ్యి క్యాబినేటుకు వెళ్ళును. తదుపరి నాన్ ఎగ్జిక్యూటివ్‌కు చర్చలు ప్రారంభము అగును. ఇది సాకారము అగుటకు అన్ని యూనియన్స్ / ఆసోసియేషన్స్ ది:16.10.2017నుండి దశలవారిగా తలపొట్టిన ఆందోళనా కార్యక్రమము జయప్రదం చేయవలసినదిగా మనవి. ఏది ఏమైనా 3వ తేదీన సవరణ 2018 సం॥లో జరుగుటకు అవకాశములు కలవు. (ది:24.10.2017న బి.యస్.యన్.యల్. బోర్డు పి.ఆర్.డి.వి. క్లియర్ చేయుట జరిగినది).

**(బి) సబ్సిడరి టవర్ కంపెనీ ఏర్పాటు:-** సబ్సిడరి టవర్ కంపెనీ ఏర్పాటు చేయుటకు కేంద్ర క్యాబినెట్ ది:12.08.2017న ఆమోదము తెలియజేయుట జరిగినది. తద్వార బి.ఎస్.ఎన్.ఎల్. వద్ద గల 66 వేల బి.టి.యస్. టవర్స్ వేరే కంపెనీ ఆధీనములోనికి వెళ్ళును. ఇది చాల ప్రమాదకరమైన పరిస్థితి. ఇందువలన మన సొంత ఆస్తి అయిన టవర్స్‌కు మనమే అద్దె కట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడును. టెలిఫోన్ ఎక్స్ఛేంజీలలో గల టవర్స్ మెయిన్‌టినెన్స్ అవసరమగు పవర్‌ప్లాంట్, బ్యాటరీస్, ఎసి రూమ్స్ ఉండు భవనములు కూడ టవర్ కంపెనీ ఆధీనములోనికి వెళ్ళే ప్రమాదం పొంచి వున్నది. టవర్ కంపెనీకి డిప్యుటేషన్‌పై వెళ్ళు బి.ఎస్.యన్.యల్. ఉద్యోగుల హెచ్.ఆర్. విషయములు, రూల్ 37ఎ పెన్షన్ విషయం ప్రశ్నార్థకముగా ఉండును. టవర్స్‌పై ఎక్కువ ఆదాయం సంపాదించుటకు వివిధ ప్రైవేటు కంపెనీలకు షేరింగు ఇచ్చుటకు మనకు ఏ రకమైన అభ్యంతరము లేదు. కాని షేరింగు రేటు ప్రస్తుత మార్కెట్టు రేటుకు అనుగుణంగా మాత్రమే ఉండవలయును. కావున టవర్ కంపెనీని నమనం ఎట్టి పరిస్థితులలోను అనుమతించకూడదు. మన టవర్స్ అన్నియు బి.ఎస్.యన్.యల్.లో అంతర్భాగంగా మాత్రమే ఉండవలయును.

**(సి) బోనస్సు:-** 2014-15 సం॥కు సంబంధించి ఎడ్‌హాక్ బోనస్సుగా రూ.3,000/-లు చెల్లించుట జరిగినది. 6 సం॥ల తరువాత బి.ఎస్.యన్.యల్. ఇ.యు. గుర్తింపు కాలంలో చేయలేని పనిని, ఎన్.ఎఫ్.టి.ఇ. గుర్తింపులోనికి వచ్చిన తరువాత **"బోనస్సు"** అనే మాటకు జీవం పోయుట జరిగినది. "ఎన్.ఎఫ్.టి.ఇ." వచ్చినది "బోనస్సు" తెచ్చినది అనే నినాదం స్టాఫ్‌లో బలంగా వినపడినది.

*కంటిన్యూడ్......3....,*

2015-16 సం॥కు సంబంధించి బోనస్సు చెల్లించవలసి ఉన్నది. 2017, దీపావళిలోపు బోనస్సు చెల్లింపజేయుటకు ఎన్.ఎఫ్.టి.ఇ. తీవ్రముగా కృషి చేసినది. కాని ఎంప్లాయిస్ యూనియన్ సహకరించుటలేదు. కమిటి ఏర్పాటు కాబడినను, మీటింగుకు హాజరు అగుట లేదు. తాత్కాలిక ఫార్ములాకూడా అంగీకరించబడియున్నది. ఒక కోటి రూపాయలు లాభములు వచ్చినచో ఒక రూపాయి బోనస్సుగా చెల్లించబడును అనేది ఫార్ములా. పర్మనెంటు ఫార్ములా తయారుచేయవలసియున్నది. మేనేజ్‌మెంటుకూడ చెల్లించుటకు సిద్ధముగా ఉన్నది. కాని ఎంప్లాయీస్ యూనియన్ ఆందోళనకు దిగి షో చేయుచున్నారు. అసలు బోనస్సు అనే దానికి సమస్య లేదు. అటువంటి అపుడు ఆందోళన చేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చినది? అనేది అటు మేనేజ్‌మెంటు, ఇటు స్టాఫ్ ఎంప్లాయీస్ యూనియన్‌ను అడుగుచున్న ప్రశ్న. అక్టోబరు 13న బోనస్సుపై మీటింగు ఏర్పాటు చేయగా, మీటింగుకు హాజరు కాకుండ అదే కార్పొరేటు ఆఫీసు గ్రౌండు ఫ్లోరులో డిమాన్‌స్ట్రేషన్స్ ఇచ్చుట వారి దివాళకోరుతనమునకు నిదర్శనము. అక్టోబరు 16వ తారీఖున బోనస్సుపై జరిగిన మీటింగులో డైరెక్టర్ (హెచ్.ఆర్.) ఎంప్లాయీస్ యూనియన్‌ను బోనస్సు మీటింగుకు హాజరుకాకుండ, బోనస్సు కొరకు డిమానస్ట్రేషన్స్ ఇవ్వడం ఏమి పద్ధతి అని అడిగిన ప్రశ్నలకు ఆ యూనియన్ తలదించుకున్నమాట వాస్తవం కాదా? ది:4.10.2017న అన్ని యూనియన్స్ / అసోసియేషన్స్ అందరం కలిసి కామన్ డిమాండ్స్‌పై ఉమ్మడిగా పోరాటం చేయాలి అని నిర్ణయించగా ఎంప్లాయి యూనియన్ ఒక్కటే బోనస్సుపై 13వ తారీఖున డిమానస్ట్రేషన్స్‌కు పిలుపు ఇవ్వడం దేనికి చిహ్నం! ఇది ఐక్యతకు తూట్లు పొడవటం కాదా! ఇప్పటికైనా ఎంప్లాయిస్ యూనియన్ ఒంటెద్దు పోకడ్లను విడనాడి ఐక్య ఉద్యమాలకు కలిసిరావలసినదిగా మనవి చేయుచున్నాము.

బోనస్సు ఫార్ములా తయారు అయినట్లయితే అది వేరే యూనియన్‌కు మైలేజు వచ్చును అనే ఆలోచనకు స్వస్తి పలికి స్టాఫ్‌కు మేలు చేయుటకు సహకరించవలసినదిగా కోరుచున్నాము.

బోనస్సు ఫార్ములా తయారగుటకు రెండు యూనియన్స్ పరస్పరము సహకారముతో ముందుకు సాగవలయును అని మనవి. ఫార్ములా తయారుకాని పక్షంలో మరల ఎడ్‌హాక్ బోనస్సు చెల్లించవలసి యుండును.

**(డి) సర్కిల్ కార్యదర్శి ప్రసంగము:-** హిందీలో కొనసాగిన సర్కిల్ కార్యదర్శి ప్రసంగము-సారాంశము:

1) 3వ వి.ఆర్.సి. డిశంబర్ నాటికి కేంద్ర క్యాబినేటు ఆమోదము పొంది, మార్చి / ఏప్రియల్ 2018 నాటికి ఇంప్లిమెంటు అయ్యే విధంగా చర్యలు తీసుకొనవలసినదిగా కేంద్ర యూనియన్‌ను కోరడమైనది.

**2) కంఫ్యాసినేట్ అప్పాయింట్‌మెంట్స్ :-** కారుణ్య నియామకములు ఎక్కువగా నిరాకరించబడుచున్నవి. ఉద్యోగము ఇవ్వగా మిగిలిన వారికి కనీసము క్యాజువల్ మజ్దూరుగా గాని లేక అవుట్ సోర్సింగుగా గాని నియమించ వలయును. ఈ రెండు కాక ఇంకనూ మిగిలిన వారికి కొంత మొత్తం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవలయును.

**3) దాదా ఘోష్ భవన్:-** దాదాఘోష్ భవన్ ఈ విషయం త్వరగా సెటిల్ చేయవలయును. సెంట్రల్ యూనియన్ ఆఫీసు దాదా ఘోష్ భవన్‌కు మారే విధముగా చర్యలు తీసుకోవలయును.

**4) యూనియన్ సభ్యత్వము:-** యూనియన్ సభ్యత్వము రూ. 25/-లు నుండి రూ. 50/-లు పెంచే విధముగా చర్యలు తీసుకోవలయును.

**3. ఆర్.టి.పి. సర్వీసు:-** కొంతమంది ఆపరేటర్లు / టెలిగ్రాఫిస్టులు 1982-1986 మధ్యకాలంలో ఆర్.టి.పి.గా సర్వీసు చేసినారు. 1985/1986 నుండి రెగ్యులర్ అయినారు. ఆర్.టి.పి. సర్వీసు రెగ్యులర్ సర్వీసుకు కలపవలసి ఉన్నది. మన ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ కృషి చేసినప్పటికి సఫలీకృతము కాలేదు. ఈ మధ్య కాలంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పు వలన వీరికి మార్గసుగమం అయినది. ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ ఈ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నది. తప్పనిసరిగా సాధించి వారికి కానుక ఇస్తాము. కొంతమంది నాయకులు / కొన్ని యూనియన్స్ స్టాఫ్‌ను నిరుత్సాహ పర్చుట అవ్వదు అని వెనుకకు లాగుట చేయుచున్నారు. అయిననూ ఎవరూ నిరుత్సాహపడవద్దు అని మనవి చేయుచున్నాము. మేము తప్పనిసరిగా సాధిస్తాము. స్టాఫ్ తమ వివరములు మీ జిల్లా కార్యదర్శుల ద్వారా

*కంటిన్యూడ్......4....,*

సర్కిల్ యూనియన్‌ను పంపవలసి నదిగా కోరుచున్నాము. మాకు యూనియన్‌తో సంబంధము లేదు. ఆర్.టి.పి. సర్వీసు ఉన్న ప్రతి ఎంప్లాయికి న్యాయము చేయుదుము అని తెలియపర్చుచున్నాము.

**4. టి.టి. పరీక్షా ఫలితములు:- టి.టి.(టి.యం.)**ల పరీక్ష ది: 20.08.2017న విజయవాడ నగరంలో జరిగినది. పరీక్షలు వ్రాసిన అభ్యర్థుల కంటే ఖాళీలు ఎక్కువగా వున్నవి. ప్రశ్నా పత్రంలో కొన్ని తప్పులు కూడా వచ్చుట వలన మార్కులు కలుపవలసినదిగా కోరుట జరిగినది. దానిపై కమిటీ వేయుట జరిగినది. నవంబరు నెలాఖరుకు పరీక్షా ఫలితములు వచ్చును అని అడ్మినిస్ట్రేషన్ నుండి సమాచారము. కావున అందరు గమనములోనికి తీసుకోవలయును.

**5. జె.ఇ.(టి.టి.ఎ) పరీక్షలు:-** జె.ఇ. (టి.టి.ఎ.) పోటీ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల అయినది. పరీక్షార్థులు చాలాకాలం నుండి ఈ పరీక్షల కొరకు ఎదురు చూచుచున్నారు. యూనిపరంగా ప్రయత్నములు చేసి నోటిఫికేషన్ విడుదల చేయించుట జరిగినది. పరీక్ష ఆన్‌లైన్‌లో కంప్యూటర్‌పై జరుగును. భయపడవలసిన పనిలేదు. మౌస్‌తో నాలుగు సమాధానములలో ఒక దానిపై (✓) పెట్టిన చాలును. కంప్యూటర్‌పై ఏమియు వ్రాయవలసిన పనిలేదు (1) పరీక్ష తేది : 28-01-2018 (2) ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రారంభం తేది : 15-11-2017 నుండి (3) రిజిస్ట్రేషన్‌కు చివరి తేది. 15.12.2017. ఎడిటింగ్ పీరియడ్ ది:16.12.2017 నుండి 18.12.2017 వరకు హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ - ది:21.01.2018 నుండి రిజిస్ట్రేషన్ చేయుటకు మొబైల్ నెంబరు, ఈ మెయిల్ అడ్రసు తప్పనిసరిగా ఉండవలయును. ఈ మెయిల్ లేనివారు- ఈ మెయిల్ క్రియేట్ చేసుకొని పాస్‌వర్డ్ జాగ్రత్తగా ఒక దగ్గర గుర్తుగా వ్రాసుకోవలయును. హాల్ పర్మిట్ ఇమెయిల్‌కు వచ్చును. 10 రోజుల ముందు హాల్ టిక్కెట్ ఇమెయిల్ ద్వారా డవునులోడ్ చేసుకోవలయును. అప్లికేషన్ ఆన్‌లైన్‌లో లోడ్ చేసిన తరువాత ఒక కాపీని ప్రింట్ చేసి జాగ్రత్తగా ఉంచుకోవలయును. పరీక్షకు రిలీవ్ అగుటకు ఇదియే ఆధారము. పై సూచనలు అన్నియు జాగ్రత్తగా గమనములోని తీసుకోవలయును. జిల్లా కార్యదర్శులు అభ్యర్థులకు గైడ్ చేయవలసి నదిగా కోరుచున్నాను.

**6. టి.టి.ఎ. పరీక్షలకు కోచింగు:-** టి.టి.ఎ. పరీక్షలకు కోచింగు విజయవాడలోని మన యూనియన్ ఆఫీసునందు ఏర్పాటు చేయడమైనది. వివరముల కొరకు కా॥ఎ.నాగేంద్రబాబు జిల్లా కార్యదర్శి విజయవాడ సెల్ నెం. 9440213737ను సంప్రదించవలయును. హైదరాబాదు నందు కూడా ప్రైవేటు కోచింగు సెంటర్‌లు చాలా కలవు. అభ్యర్థులు వారి వారి ఆసక్తి మేరకు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగవలసినదిగా కోరుచున్నాము. మన సర్కిల్‌లో ఖాళీలు చాలా కలవు. కావున అభ్యర్థులు కొంచెం శ్రమపడి ఉత్తీర్ణత సాధించవలసినదిగా కోరుచున్నాము.

**7. కంప్యాసినేట్ నియమకములు:-** కారుణ్య నియమకములు మన ఆంధ్ర సర్కిల్‌కు 23 మంది నియమించబడినారు. అందరికి మరణించిన వారి భార్యలకు మాత్రమే ఉద్యోగములు ఇచ్చుట జరిగినది. వీరిలో 22 మంది గ్రూప్-డి మరియు ఒకరు గ్రూప్-సి కేటగిరిలలో నియమించబడినారు. వీరందరూ విజయవాడలోని సర్కిల్ ఆఫీసులో నియమించబడుదురు. వారి వారి జిల్లాలలో నియమించుటకు సాధ్యముకాదు.

**8. ఆల్ ఇండియా మహా సభలు:-** మన యూనియన్ ఆల్ ఇండియా మహా సభలు పంజాబు రాష్ట్రములోని అమృత్‌సర్‌నందు 2018 మార్చి 14,15,16 తేదీలలో జరుగును. హాజరు కాదలచుకున్నవారు ముందుగానే రిజర్వేషన్‌లు చేయించుకోవలసినదిగా కోరుచున్నాము. అమృత్‌సర్ తీర్థస్థల ప్రదేశ ప్రాంతము అయినందున రద్దీగానూ మరియు చలి ఎక్కువగా వుండే ప్రాంతము. వెళ్ళే వారు తగు జాగ్రత్తలు తీసుకోవలయును. జిల్లా కార్యదర్శులు ఏ జిల్లా నుండి ఎంత మంది వచ్చేది ఫిబ్రవరినాటికి సర్కిల్ యూనియన్‌కు తెలియపరచవలెను.

**సూచన:-**జిల్లా కార్యదర్శులు ఈ సర్క్యులర్ కాపీని ప్రతి బ్రాంచికీ తప్పనిసరిగా పంపవలయును.

ధన్యవాదములతో.....

**ఇట్లు,**

**భవదీయుడు,**

**(సిహెచ్. చంద్రశేఖరరావు)**

**సర్కిల్ కార్యదర్శి.**